వైభవ్‌నగర్ పార్క్ పనుల పరిశీలించిన

వైభవ్‌నగర్ పార్క్‌లో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్ పేట, జూన్ 20 : బాగ్ అంబర్ పేట డివిజన్ వైభవ్ నగర్‌లో సుందరీకరించిన పార్కును త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం డివిజన్‌లోని వైభవ్ నగర్‌పార్క్‌ను సందర్శించి పరిశీలించారు. పార్క్ ఇప్పటికే తుది దశలో ఉందని, రాబోయే కొన్ని రోజుల్లో ప్రారంభోత్సవానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. మిగిలిన త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ మనీషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా మెట్రో పనులు

కోట మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన మెట్రో రైల్ అధికారి వినోద్

చార్మినార్, జూన్ 20 : మెట్రో నిర్మాణంలో చారిత్రక కట్టడాలతో పాటు మతపరమైన కట్టడాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పనులను నిర్వహిస్తున్నామని మెట్రోరైల్ ఇంజినీరింగ్ అధికారి వినోద్ తెలిపారు. శుక్రవారం అయిన తన సిబ్బందితో పాత నగరంలో కొనసాగుతున్న మెట్రో రైల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కోట్ల అలీజా ప్రాంతంలోని చారిత్రక కోటమైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు అధికారికి సాదర స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. సీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు నిర్మితం కానున్న మెట్రో రైల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతుయన్నారు. దారులు షిఫా నుంచి ఫలక్‌నుమా వరకు కొనసాగనున్న మార్గంలో చారిత్రక, మత కట్టడాలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే దారులు షిఫా నుంచి అక్కన్న మాదన్న దేవాలయాల మార్గంలో గుర్తించిన ఆస్తులకు నష్ట పరిహారం అందించి, రోడ్డుకు ఇరువైపులా నిర్మాణాలను తొలగించే పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు.

బర్కత్‌పుర ఆర్టీసీ డిపోలో బోనాలు

దుర్గా అమ్మవారిని దర్శించుకుంటున్న ఆర్‌టీసీ ఆర్ఎం సుధాపరిమళ, బర్కత్పుర డిపో మేనేజర్ మంజులారెడ్డి

కాచిగూడ, జూన్ 20: తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని హైదరాబాద్ రీజియన్ ఆర్టీసీ ఆర్ఎం సుధా పరిమళ అన్నారు. బర్కత్ పుర ఆర్టీసీ డిపో మేనేజర్ మంజులరెడ్డి ఆధ్వర్యంలో దుర్గాదేవి ఆలయాన్ని పునర్మించి, శుక్రవారం డిపోలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం బర్కత్పురా డిపో మహిళలు అమ్మవారికి బోనం ఎత్తుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశ, విదేశాలలో తెలంగాణ బోనాలకు విశేషా ఆదరణ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ జ్యోతి, ఎస్‌టీఎ జయలక్ష్మి, రఘునాథ్‌రావు, దుర్గాదేవి ఆలయ అధ్యక్షుడు లక్ష్మయ్య, మైబోస్, శ్రీనివాసరావు, ముత్యంరెడ్డి, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గోల్కొండ ఎల్లమ్మకు బంగారు బోనం

మెహిదీపట్నం, జూన్ 20 : గోల్కొండ జగదాంబికా ఎల్లమ్మ మహంకాళి అమ్మవారికి బోనాల కులవృత్తుల సంఘం సలహాదారు, పూజారి బొమ్మల సాయిబాబా చారి తన సొంత ఖర్చులతో బంగారు బోనాన్ని తయారు చేయించారు. కుటుంబ సభ్యులు మహంకాళి అమ్మవారి పూజారి సురేశ్‌చారి,, కులవృత్తుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ చారి, శివచారి లు బంగారు బోనాన్ని తయారు చేయించారు. శుక్రవారం బంగారు బోనానికి గోల్కొండ లోని రిసాలా బజార్ లోని తమ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బంగారు బోనంతో సాయిబాబాచారి కుటుంబ సభ్యులు

అంబర్‌పేటలో బోనాలను వైభవంగా నిర్వహిస్తాం

రఘునాథ్‌నగర్‌లో అమ్మవారి గుడి వద్ద బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, జూన్ 20 : ఆషాఢమాసంలో ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాలను అంబర్‌పేట డివిజన్‌లో వైభవంగా నిర్వహిస్తామని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం రఘునాథ్‌నగర్‌లో అమ్మవారి ఆలయం వద్ద విద్యుత్ వైర్ల పైన ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులతో పాటు చుట్టుపక్కల పారిశుధ్య పనులు మరియు అలంకరణ పనులను ఆయన పరిశీలించారు. పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్నిశాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో పాటు స్థానిక నాయకులు పాకనర్సింగ్, శ్రావణ్‌కుమార్, రమేశ్, కృష్ణ, రాజ్‌కుమార్, సంతోష్‌చారి, సాయికల్యాణ్, అరుణ్‌కుమార్, రాజు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ఎల్బీస్టేడియంలో యోగా చేస్తున్న బండారి రాధిక

అబిడ్స్, జూన్ 20: మానసిక ప్రశాంతత ఆరోగ్యంగా ఉండేందుకుగాను ప్రతి నిత్యం అరగంట తప్పనిసరిగా యోగా చేయాలని సీనియర్ నాయకురాలు బండారి రాధిక శ్రీధర్ ప్రజలను కోరారు ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలలో పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ.. యోగాతో ఎన్నో ఏళ్లుగా తగ్గని రోగాలు సైతం నయం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత, జ్యోతి, లక్ష్మి, అరుణజ్యోతి, సునీత పాల్గొన్నారు.

ప్రవాహ ఉత్సవం

ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

సుల్తాన్ బజార్, జూన్ 20 : జవహర్‌లాల్‌నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జే ఎన్ఏఎఫ్ఏయు) స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల వార్షిక సాంస్కృతిక ఉత్సవం ప్రవాహ శుక్రవారంతో ముగిసింది. నృత్యం, సంగీతం, ఫ్యాషన్ ప్రతి కళా రూపాన్ని వేడుకగా జరుపుకుంటూ, విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా ఎస్‌పీఏ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాస్, ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ హెచ్. చిన్న సైదులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ విభాగాల విద్యార్థులు సాంప్రదాయ, ఆధునిక నృత్యాలు, సంగీత ప్రదర్శనలు అందించి ప్రదర్శనలకు నూతన జీవం పోశారని అన్నారు. ఫెస్ట్ కోఆర్డినేటర్ చాణిక్య గుమ్మళ్ల ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఏ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోమటిరెడ్డి మహిపాల్‌రెడ్డితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్తంభాల మైసమ్మ 13వ వార్షికోత్సవాలు

మెహిదీపట్నం, జూన్ 20 : కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌస్ డివిజన్ బాపునగర్‌లో ఉన్న స్తంభాల మైసమ్మ ఆలయ 13వ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కారింగుల గోపిగౌడ్, కారింగుల శ్రీనివాస్ గౌడ్, కొండమీది మహేందర్, గోపాల చారి లు పూజలు నిర్వహించారు. గోల్కొండ జగదాంబ ఎల్లమ్మ ఆలయ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కే చంటి బాబు, సభ్యులు సంతోష్‌కుమార్‌గౌడ్, యాదగిరి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

స్తంభాల మైసమ్మ ఆలయ పూజలో పాల్గొన్న కే చంటి బాబు, కారింగుల గోపిగౌడ్

విలియమ్స్‌సన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

సుల్తాన్ బజార్, జూన్ 20 : ఇటీవల న్యూఢిల్లీలో స్థాపితమైన 'ది ఎడ్యువర్సిటీ' (ది ఏడ్యూ వర్సిటీ) – సీఎంఓఫ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణలోని క్రైస్తవ మిషనరీ పాఠశాలల ప్రిన్సిపాళ్లకు గౌరవ డాక్టరేట్ పట్టాలు అందజేస్తున్నట్లు సంస్థ సీఈఓ సయ్యద్ ఆజం అన్నారు. శుక్రవారం కింగ్ కోఠిలోని సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్' ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ విలియంసన్‌కి గౌరవ డాక్టరేట్ పట్టభద్రుల గుర్తింపును ఆయన సంస్థ రాష్ట్ర హెడ్ సజీర్ అహ్మద్, హైదరాబాద్ జోన్ పార్ట్నర్ అంసార్ షేక్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ సయ్యద్ ఆజం మాట్లాడుతూ.. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇది తొలి అడుగు మాత్రమేనని త్వరలోనే మరిన్ని ప్రతిష్టాత్మక పాఠశాలల ప్రిన్సిపాళ్లను గౌరవించనున్నట్లు ఆయన వివరించారు. విద్యా రంగ అభివృద్ధిలో చేస్తున్న కృషికి ఇది మా హృదయపూర్వక గుర్తింపు అని పేర్కొన్నారు.

గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న డాక్టర్ సయ్యద్ అజం

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సుల్తాన్ బజార్, జూన్ 20: పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, డొనేషన్ల పేరుతో ఫీజుల దందా చేస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుమంత్ కోరారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలల్లో పెంచిన ఇంజినీరింగ్ ఫీజులు తగ్గించాలని, ఓవర్సీస్ విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల సర్టిఫికెట్స్ తీసుకునే అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళల కన్వీనర్ స్వాతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రుక్మత్ పాషా, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి, జిల్లా కోశాధికారి ధనుశ్, నాయకులు క్రాంతి, రంజిత్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

నోటు పుస్తకాలు అందజేసిన సుబ్రహ్మణ్యం

అబిడ్స్, జూన్ 20 : చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని విద్యార్థులకు నోట్ బుక్స్ ఇతర సామాగ్రిని అందజేయడం అభినందనీయమని నాంపల్లి కట్టెల మండిలోని ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా శ్రీనివాసరెడ్డి అన్నారు. 1975-83 మధ్యకాలంలో ఇదే పాఠశాలలో చదువుకున్న ఎం.వి. వి. సుబ్రహ్మణ్యం గారు శుక్రవారం పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. 42 సంవత్సరాల క్రితం చదువుకొని వెళ్లిన సుబ్రహ్మణ్యం పాఠశాలను గుర్తుంచుకొని వచ్చి పేద విద్యార్థులను ఆదుకోవడానికి తమ వంతు సాయం చేస్తానని చెప్పడం ఆనందదాయకమన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని ఉచితంగానే ఇస్తున్నామని విద్యార్థులు కేవలం పాఠశాలకు వచ్చి చదువుకోవాలని సూచించారు. ఎం. వి.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని వదిలేసి చదువుకోవాలని సూచించారు. సుబ్రహ్మణ్యం సతీమణి ఎం.భరణి లక్ష్మి, కుమారుడు ఎం. రామ్ తరుణ్, పాఠశాల ఉపాధ్యాయులు పి.హేమ, బి.మంజుల, ఎస్.సునీత, బి.జ్యోతి, ఏం.ప్రియా, ఆర్. కవిత, జి.సంగీత పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఉత్తమ సేవలందించాలి

మర్యాద దినోత్సవంలో పాల్గొన్న ఆర్టీసీ ఆర్ఎం సుధాపరిమళ, అభిరామకృష్ణ

కాచిగూడ, జూన్ 20 : ప్రయాణికులకు ఉత్తమ సేవలందించినప్పుడే సంస్థ పురోగతి చెందుతుందని హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుధాపరిమళ అన్నారు. మర్యాద దినోత్సవాన్ని శుక్రవారం కాచిగూడ టెర్మినల్ ఆర్టీసీ డిపోలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎం సుధాపరిమళ, బద్రుక కళాశాల డైరెక్టర్ జనరల్ అభిరామ కృష్ణ, ప్రిన్సిపాల్ డీవీఎన్ ఎస్ మూర్తి, కాచిగూడ రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె. బాలాజీ, మోటార్ వెహికల్ అధికారి జయభారతి పాల్గొన్నారు. డిప్యూటీ ఆర్ఎం బాబు నాయక్, డిప్యూటీ ఆర్ఎం లు, హైదరాబాద్ రీజియన్ లోని 14 డిపోల డిపో మేనేజర్లు, వెంకటేశ్వ ర్లు, మంజులారెడ్డి, శ్రీనివాసరావుతో పాటు సీఐలు, అయోధ్య రాములు పాల్గొన్నారు.

హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శిగా కన్నె రమేశ్ యాదవ్

కాచిగూడ, జూన్ 20 : అంబర్ పేట హిందూ శ్మశాన వాటిక ప్రధాన కార్యదర్శిగా కాచిగూడలోని ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన కన్నె రమేశ్‌యాదవ్‌ను శుక్రవారం హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. శ్మశాన వాటికకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్, ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

దోపిడీ దొంగలకు శిక్ష.. జరిమానా..

కాచిగూడ, జూన్ 20: రైల్వే స్టేషన్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని రైల్వే కోర్టు మెజిస్ట్రేట్ శ్రీదేవి ఒక్కొక్కరికీ రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 5000/- జరిమానా విధించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం యాకుత్‌పుర ప్రాంతానికి చెందిన ఇబ్రహీం కుమారుడు షేక్ ఖలీల్(24) వెల్డర్. అదే ప్రాంతానికి చెందిన నబీ కుమారుడు గులాం హసన్(23) కూలీ. వీరిద్దరితో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కలిసి 16-11-23 సంవత్సరంలో ఎంఎంటీఎస్ రైలులో ప్రవేశించి ఇద్దరు ప్రయాణికులను కత్తులతో బెదిరించి ఒకరి దగ్గర రూ. 15,000, మరొకరి దగ్గర రూ. 5,000, రెండు సెల్ ఫోన్లను తీసుకొని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు వారిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం పీపీ సరిత రాణి వారిని రైల్వే కోర్టులో హాజరుపరచగా బోయగూడ రైల్వే 2 ఎంఎం కోర్టు మెజిస్ట్రేట్ ఎస్. శ్రీదేవి ఒక్కొక్కరికీ రెండు సంవత్సరాల పాటు జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధించినట్లు కాచిగూడ రైల్వే కోర్టు హెడ్ కానిస్టేబుల్ శ్రీరామ్‌రెడ్డి తెలిపారు.

పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ మెంబర్‌షిప్ పోర్టల్ ఆవిష్కరణ

సమావేశంలో పాల్గొన్న పద్మశాలి నేతలు

రవీంద్రభారతి, జూన్ 20 : పద్మశాలి కమ్యూనిటీ వ్యాపార అభివృద్ధి, ఐక్యత కోసం డిజిటల్ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ అధికారిక మెంబర్‌షిప్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ గ్లోబల్ ప్రెసిడెంట్ డా. ఇప్పలపల్లి రమేశ్ తెలిపారు. ఈ పోర్టల్ ప్రారంభోత్సవం 100 మందికిపైగా సభ్యుల సమక్షంలో ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా జిల్లా, పట్టణ, మండల స్థాయిలో పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ చాప్టర్లను ప్రారంభించేందుకు, సభ్యులను నమోదు చేసేందుకు ఈ వెబ్‌సైట్‌ను రూపొందించామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో ఉన్న పద్మశాలి వ్యాపారస్తులను ఈ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానించి, వారిలో పరస్పర బిజినెస్ రిఫెరల్స్ సృష్టించడం, డిజిటల్ సపోర్ట్, బిజినెస్ ట్రైనింగ్ అందించడం తమ లక్ష్యమన్నారు. శ్రీకాంత్, గంజి వెంకటేశ్, శ్రవణ్, వరుణ్, అరవింద్, కిశోర్, నవకాంత్, విజిత్, మహేశ్ పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో నావిగేటింగ్ ది ఐపీఆర్ ల్యాండ్ స్కేప్ వర్క్‌షాప్

సెషన్‌లో మాట్లాడుతున్న రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై సునీల్ కుమారి

సుల్తాన్ బజార్, జూన్ 20 : తెలంగాణలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 200 మందికి పైగా విద్యార్థులు వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన "నావిగాటింగ్ ది ఐపీఆర్ ల్యాండ స్కేప్ ఏ వర్క్‌షాప్ ఆన్ ప్రొటెక్టింగ్ యువర్ ఇన్నోవేషన్" అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఐపీఆర్ సెల్, టీజీకాస్ట్ భాగస్వామ్యంలో, భారత ప్రభుత్వంలోని డీఎస్‌టీ మద్దతుతో నిర్వహించారు. పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడ్‌మార్క్‌లు వంటి మేధస్సుపై హక్కుల (ఐపీర్) పై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌ను కోఠి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లోకపావని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్స్ ప్రోగ్రామ్స్ సెల్ డైరెక్టర్‌డాక్టర్ వై. సునీల కుమారి కన్వీనర్‌గా, ఐపీఆర్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సైయదా ఆమేనా కో-కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఐపీఆర్ బిట్స్ ఫిలాని మేనేజర్ డా. రాధికా వంగల, ఐసీఏ ఆర్ నార్మ్, మాజీ సంయుక్త డైరెక్టర్ డాక్టర్ ఆర్. కల్పనా శాస్త్రి, ఐపీ బ్యాంక్ ఫౌండర్ అండ్ సీఈవో అశోక్ డోప్పలపూడి తదితరులు ఆవిష్కరణల రక్షణపై విలువైన పరిజ్ఞానం పంచారు. ఈ సందర్భంగా టీజీ కాస్ట్ పేటెంట్ జెంట్, ప్రాజెక్టు అసోసియేట్ బి. సుజాత పేటెంట్ దాఖలు ప్రక్రియపై సున్నితమైన వివరాలను అందజేశారు. ఈ వర్క్ షాప్ శనివారం రెండో రోజు సాంకేతిక సెషన్లతో కొనసాగుతుందని తెలిపారు.

బడుగు బలహీన వర్గాలకు ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జైబాబు తదితరులు

రవీంద్రభారతి, జూన్ 20 : ప్రైవేట్ రంగాల్లో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ల చట్టం తక్షణమే పార్లమెంట్‌లో పెట్టాలని శుక్రవారం బషీర్ బాగ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ రంగాల్లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం రిజర్వేషన్లు కల్పించాలని రిజర్వేషన్ సాధన వ్యవస్థాపక అధ్యక్షుడు జైబాబు, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు కేబీ శ్రీధర్ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైబాబు మాట్లాడుతూ.. తెలంగాణలో వలస వాద దోపిడీని అడ్డుకునేందుకు, స్థానికత నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ల విద్యా, ఉద్యోగ, ఉపాధి ఆర్థిక రంగాలలో స్థానిక భూమి పుత్రలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు జార్ఖండ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ప్రైవేట్ రంగాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ల చట్టాన్ని తీసుకువచ్చి అక్కడ ఉద్యోగ, ఉపాధి అకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో కూడా ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ చట్టాన్ని తీసుకువస్తామని చెప్పారని, ఆ హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. లేకుంటే దేశ వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ,బీసీలతో కలిసి పెద్ద ఎత్తున్న నిరసనలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహిస్తామని జైబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.అంజనిదేవి, సల్వరాజ్, నల్గొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ ప్రాంతం మార్పు.. ప్రజలకు తప్పని కష్టాలు

ఆనంద్‌నగర్ ఆర్టీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన నోటీసు బోర్డు

మెహిదీపట్నం, జూన్ 20 : ప్రజలను కష్టాలు పెట్టడంలో ప్రభుత్వ అధికారులు ఎప్పటికీ ముందే ఉంటారు. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం చేకూర్చే రవాణా శాఖ అధికారులు ప్రజలకు సౌకర్యం కల్పించడం పోయి, ఇబ్బందులు కల్పించే పనులకు పూనుకుంటున్నారు. టోలిచౌకి నానల్‌నగర్ వద్ద పశ్చిమ మండలం ఆర్టీవో కార్యాలయం ఉంది. ఈ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నది. కార్యాలయం ముందర సరైన స్థలం లేకపోవడంతో రిజిస్ట్రేషన్‌లు, ఫిట్నెస్‌ల కోసం వచ్చే వాహనాల తనిఖీలను రోడ్డుకు అవతలవైపు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు దీనిని ఆర్టీవో కార్యాలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పద్మాలయ స్టూడియో ఎదుట వాహనాల తనిఖీకి ఈనెల 23వ తేదీ శ్రీకారం చుట్టనున్నారు. ప్రభుత్వ స్థలం ఎక్కడ అందుబాటులో లేదని అందుకే అక్కడ తనిఖీలను నిర్వహించడానికి స్థలాన్ని గుర్తించామని ఆర్టీవో అధికారులు తెలియజేస్తున్నారు. అవసరం ఉన్నవాళ్లు ఖచ్చితంగా అంత దూరం వస్తారన్న ఆలోచనతో అధికారులు ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని విమర్శలు వినిపిస్తున్నాయి. టోలిచౌకి పరిధిలోనే ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాహనాల తనిఖీలను చేపడితే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. ఆర్టీవో కార్యాలయం వెనకాల కాకతీయ నగర్కు సంబంధించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయి. అక్కడ అధికారులు స్థానికులతో మాట్లాడి వాహనాల తనిఖీలను చేపడితే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, జూట్ 20 : విద్యుత్ లైన్లో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని ఫీడర్ల ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మెహిదీపట్నం ఏడీ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2:30గంటల వరకు..

సంతోష్‌నగర్, ఎస్బీఐ కాలనీ, అంబా గార్డెన్, గుడిమల్కాపూర్, క్రాంతి నగర్, జీవన్ కల్యాణ్‌నగర్, హిల్‌కాలనీ, హుడా కాలనీ, సాయిగార్డెన్, దేవరత్న అపార్ట్మెంట్, విజయ సుశీల అపార్ట్మెంట్, గణ